

# అర్థంలేని బ్రతుకులు

శేశ్వపల్లి వెంకట లక్ష్మీనారాయణ

నాకు గుంటూరుకు ట్రాన్స్ఫరయింది. రెండు మూడేళ్ళుగా నన్ను పట్టుమని అయిదు నెలలు ఒక ఊళ్లో ఉంచకుండా ట్రాన్స్ఫర్లంటూ తిప్పి తిప్పి కొడుతున్నారు. నేను చేతులు తడిపించుకుంటున్నానని అనుమానం వచ్చి, నన్నొక చోట నిలకడగా ఉంచితే నిలువుదోపిడీ చేస్తానని పైవాళ్లకి భయం వేసి నన్నిలా వేధించుకు తింటున్నారు. వాళ్ల అనుమానంలో నిజం ఉంది. కానీ నే నీ వ్యాపారం చాలా జాగ్రత్తగా చేస్తున్నాను కాబట్టి

దాన్ని రుజువు చెయ్యలేక వాళ్ల జాగ్రత్త వాళ్ళు పడుతున్నారు. మొదట్లో లంచాలు మింగటం అంటే నా కిష్టం లేనట్టే గుర్తు. కానీ పిల్లలు పుట్టి వాళ్ళు పెద్దవాళ్లవుతున్నకొద్దీ వాళ్లని పెద్దవాళ్లని చెయ్యాలనే సద్బుద్ధితో ఈ దుర్బుద్ధి పుట్టింది. అదీగాక దారిలో కనిపించిన ఒక రూపాయినోటు తీసుకున్నంత తేలిగ్గా ఈ లంచాలు తీసుకోవచ్చని తెలిశాక నిగ్రహించుకునే శక్తి నాకు లేకపోయింది. పూర్వం, ఎన్నో ఏళ్లక్రితం రోడ్డుమీద కనిపించిన డబ్బులు తీసుకునేందుకు కూడా భయం వేసేది. ఇప్పుడదేం లేదు, లంచం మింగినా భయం వేయటం లేదు! ఈ ఏభయ్యేళ్ల జీవితంలోనూ నాకో సత్యం తెలిసింది. మనం ఎంతటి పనయినా చెయ్యవచ్చు. కాకపోతే కొంచెం జాగ్ర

పూర్వం రోడ్డు మీద కనుపించిన డబ్బులు తీసుకునేందుకు కూడా భయం వేసేది. ఇప్పుడదేమీ లేదు. లంచం మింగినా భయం వేయడం లేదు. మనం ఎంతటి పని అయినా చెయ్యవచ్చు. అయితే కొంచెం జాగ్రత్తగా మాత్రం చెయ్యాలి.

త్తగా చెయ్యాలి. అంతే ... మెల్లిగా ఈ ప్రవాహంలో దూకి ఇంతవరకూ బాగానే ఈదుకు వస్తున్నాను. మా ముగ్గు రమ్మాయిల పెళ్లిళ్లు ఘనంగానే చేశాను. పెద్ద మగపిల్ల లిద్దరూ కాస్త మంచి ఉద్యోగాల్లోనే ఉన్నారు. పై సంపాదన ఉండే ఉద్యోగాలే! వీళ్లని నా జీతం డబ్బులతో పెంచితే ఎట్లా ఉండే వాళ్లో ఊహించుకోలేను. అలాంటి విపరీతం తప్పినందుకు నాకు సంతోషమే మరి. ఇక పోతే ఇద్దరు మగకుంకలు, ఆఖరిదీ ఉన్నారు. ఇంతవరకూ వెనక వేసిన దానితో వీళ్ల సంగతి చూడవచ్చు. అందుకని ఈ వృత్తికి స్వస్తి చెప్పి రిటయిరయ్యే లోపల ఈ రెండుమూడేళ్లన్నా జీతం డబ్బులు మాత్రం పుచ్చుకుని ఆ జీవితం కూడా ఎట్లా ఉంటుందో చూడాలనిపిస్తూంది ఒక్కొక్కసారి.

అయినా ఏమిటో ఈ అలవాటు అంత తొందరగా పోవటం లేదు.


అసలీ అలవాటు నా కలవడటానికి కారణం మా పిన్ని కొడుకు ప్రకాశం. ప్రకాశం ఆ రోజుల్లో ఓవర్సీరుగా పని చేస్తూండే వాడు. అందరూ వాణ్ణి ఓర్సీలు అనే వాళ్ళు. అప్పుడే స్కూలుకి వెడుతున్న కొందరు పోకిరీ వాళ్లు ప్రకాశాన్ని 'డోర్సీలు' అనే వాళ్ళు. డబ్బు ముట్టకపోతే నీళ్లు రాకుండా లాకులు దించేసి తాళం వేసి దానికి సీలు వేసి చక్కాపోయే వాడు ప్రకాశం. అందుకే వాణ్ణి 'డోర్సీలు' అనేవాళ్లు! డబ్బు ముట్టినప్పుడే లాకులు పైకి లేచేవి. వాడి ఆధ్వర్యంలో ఆ లాకుల దగ్గర వేంకటేశ్వర స్వామి హుండీలోకి వచ్చినట్టు డబ్బులు వచ్చి పడేవి. కాకపోతే వేంకటేశ్వరస్వామి అంటే భక్తి, భయం ఉంటాయి. కానీ మా ప్రకాశం అంటే ప్రజలకి భయంమాత్రమే ఉండేది.

ప్రకాశం నా కంటె పెద్ద. అందువల్ల ముందుగా మెట్రిక్యులేషన్ పాస్ అయ్యాడు. తరవాత ఏదో కోర్సు చదివాడు. ఆ ఉద్యోగంలో చేరిన తరవాత తరుచు కలుసుకుంటూ ఉండేవాళ్లం. అప్పుడు చెపుతూ ఉండేవాడు— "ఒరేయ్, సుబ్రహ్మణ్యం, నువ్వు పై సంపాదనకి వీలు లేని ఉద్యోగంలో మాత్రం చేరకు" అని. మా నాన్నకి మాత్రం నన్ను ట్రెయినింగ్‌కి పంపించి మాస్టరు పని చేయిద్దామనే ధ్యాస. నేనా మాస్టరీకి వెళ్లి పస్తులు పడుకోవలసిన పరిస్థితి తప్పించిన వాడు ప్రకాశమే. అందుకే వాడంటే నాకు చాలా గౌరవం. అందుకే పొద్దున్నే లేవగానే వాణ్ణి తలుచుకుంటాను. తరవాత జీవితంలో ఇంతవరకు నా చెయ్యి తడిపిన వాళ్లందర్ని తలుచుకుంటాను. మా పిల్లలందరిని కూడా "వెధవల్లారా, వాళ్లందరికీ ఓ దండం పెట్టి మరీ లేవండి... వాళ్లే లేకపోతే అడుక్కుతింటూ ఉండే వాళ్లు" అని ప్రార్థన చేయిస్తూ ఉంటాను.... నాతో మాట్లాడి తరవాత మా నాన్నతో పోట్లాడి నన్నీ ఉద్యోగంలో చేర్పించింది వాడే. చేర్పించి కొన్ని నీతులు, మరికొన్ని ధర్మాలు ఉపదేశించాడు. అందుకే ఇలా మనిషిగా బ్రతకగలుగుతున్నాను.

ఇది కాస్త ఎందుకు చెప్పానంటే, కాస్తేమిటి? బోల్డంటారా? మీరు మరీనండి! ప్రకాశం నేర్పిన ఈ అలవాటు వల్లే నేను గుంటూరుకు రావటం జరిగింది. అందువల్లే మా అనంతమ్మ వదిన్ని కలుసుకున్నాను. అసలీ కథ అనంతమ్మ వదినతో మొదలు పెట్టవలసింది. కానీ, అలా చేస్తే మీకు నా గురించి ఏం తెలిసేది కాదు. నాగురించి మా పైవాళ్ల కెంత తెలిసిందో, మీకూ అంతే తెలిసేది! అనంతమ్మ వదిన రంగం మీద ఉంటే ఇంకొకళ్లని గురించి చెప్పనివ్వదు మరి!

నాకు రోజూ గుళ్లోకి వెడితేగాని నిద్రపట్టదు. చేసిన పాపం చెపితే పోతుందన్న దాంట్లో నాకు బాగా నమ్మకం ఉంది. నేను రోజూ చేసే పాపాలు — మనుష్యులతో చెప్పుకునేవి కావు కాబట్టి, ఆ దేవుడితో చెప్పుకునేందుకు గుడికి వెడతాను. అట్లా ఏ రోజు పాపాలు ఆ రోజు గుళ్లో కడిగేసుకుని, మర్రోజు పనిలోకి వెళ్లినప్పుడు పనిలో పనిగా పాపాలు చేసేందుకు ఎంతో ఉత్సాహం వస్తుంది. అలా ఒక రోజు

తడిసిందన్న ఉత్సాహమో, కొంచెం ఎక్కువ పాపం చేశానన్న భయమో తెలీదు గానీ, మొత్తానికి కొబ్బరికాయ మాత్రం తీసుకు వెళ్లాను. పూజారి భక్తు లిచ్చిన కొబ్బరికాయలన్నిటినీ హోల్‌సేల్‌గా దేవుడికి అర్పిస్తున్నాడు. నే నిచ్చిన కొబ్బరికాయ, మా అనంతమ్మ వదిన ఇచ్చినది ఒక లాటులోనే పడ్డాయి. కొబ్బరికాయలు ఇచ్చేటప్పుడు ఎదురుగా ఉన్నది అనంతమ్మ వదినని నాకు తెలియదు. పూజారి చిప్ప లిచ్చేస్తుంటే నా ఎదురుగా ఉన్న విధావిడ, "ఇది చిన్న చిప్ప, నే నిచ్చింది పెద్దకాయ" అంది. పూజారి అయోమయంలో పడ్డాడు. అతగాడప్పటికే మా లాటులో వాళ్లందరికీ చిప్ప లిచ్చే



ముదిమి ఫోటో— ఎస్. వి. శర్మ (ఆంధ్ర)

అరండల్ పేట గుళ్లోకి వెడితే మా అనంతమ్మ వదిన కనిపించింది.

అనంతమ్మ వదినావాళ్లది మా ఊరే. కానీ చూసి ఎన్నో ఏళ్లయింది. ముప్ఫయి ఏళ్ల పైనే అయింది. అనంతమ్మ వదిన పెళ్లి అయిందనీ, ఆ తరవాత ఎన్నేళ్లకో మొగుడు పోయాడనీ వాళ్ల ద్వారా, వీళ్లద్వారా వినటమే గానీ, నే నెప్పుడూ కలుసుకోలేదు. నా సంసారం, నా ఉద్యోగం, లేదా వ్యాపారంతోనే సరిపోయేది .... నేను అనంతమ్మ వదిన్ని గుర్తుపట్టలేదు. అనంతమ్మ వదినే నన్ను గుర్తుపట్టింది. గుళ్లోకి ఆ రోజున ఎందుకనో కొబ్బరికాయ తీసుకు వెళ్లాను. చెయ్యి బాగా

శాడు. అతగాడి అవస్థ చూసి, "పోనీ, ఇది తీసుకోండి!" అన్నాను. చెబితే నమ్మరు గానీ, ఇలాంటి విషయాల్లో నాకు గొప్ప వితరణ గుణం లెండి! కొబ్బరి చిప్పని పరీక్షచేసి మరేం గుర్తులు పెట్టుకుందో ఏమోగానీ, నా దగ్గిరున్న పెద్ద చిప్పని "ఆఁ... ఇది నే నిచ్చిందే" అంటూ తీసుకుని చిన్నది నా కిచ్చింది. తరవాత నా వంక ఎగా దిగా చూసి, "ఒరేయ్ ... నువ్వు సుబ్బులివి కాదుట్రా" అంది. అప్పుడు గుర్తుపట్టాను అనంతమ్మ వదిన్ని. గుర్తుపట్టాక నాకేం మాట్లాడాలో తెలియలేదు. కారణం, నేను ఎన్నేళ్ల క్రితమో జరిగిన అనంతమ్మ వదిన పెళ్లికీ వెళ్లలేదు,




కొన్నేళ్ల క్రితం మొగుడు పోయినప్పుడూ వెళ్లలేదు. 'ఆఁ. పెళ్లాయిందటగా!' అందా మనుకుని,' పాపం... మీ ఆయన పోయాట్టగా!' అనబోయి, ఎందుకులే అని మానేసి, "పిల్లలంతా కులాసానా?" అన్నాను. అనంతమ్మ వివరాలన్నీ చెబుతూం టే బయటికి వచ్చాం. ఇద్దరం ధ్వజస్తంభం దగ్గిర కూర్చున్నాం.

ఈ ధ్వజస్తంభం దగ్గిర కూర్చుని నేను రోజూ ఆ రోజు చేసిన పాపాలన్నీ మననం చేసుకుంటే, ఈ స్తంభం ఆలిండియా రేడియో వాళ్ల ట్రాన్స్‌మిటర్ మాదిరి పనిచేసి నా పాపాలన్నీ అదృశ్య దేవతలకి అందిస్తుందని నా ఆశ. వాళ్లు విం టే చెప్పేసినట్లయి నా పాపాలు పోతయ్యని నా ఉద్దేశ్యం. కానీ, అనంతమ్మతో మాట్లాడుతూ, ఆ రోజు చేసిన పాపాలే గాక జీవితంలో చేసిన పాపాలన్నీ కబుర్లు చెబుతూ చెప్పాను. అంతా విని, "అయితే, ప్రయోజకుడి వయ్యావన్నమాట!" అంది అనంతమ్మ. తరవాత తన విషయాలన్నీ చెప్పింది. మగపిల్లలందరూ ఉద్యోగాలంటూ దేశాల వెంట పోయారుట! ఆడపిల్లల పెళ్లిళ్లూ, పేరంటాలూ చేసిందిట. అనంతమ్మ వదిన పెళ్లిళ్లు పేరంటాల మాదిరి చెయ్యగల సమర్థురాలని తరవాత తెలిసింది. ఇంకొక్క ఆడపిల్లకి పెళ్లి చెయ్యాలిట! ఈ ఆడపిల్ల పెళ్లి సంగతి చెప్పిన తరవాత, "నిన్ను చూస్తే ప్రాణం లేచొచ్చిందనుకో" అంది. అలాంటి లక్షణాలు నాకేం కనిపించలేదు. కానీ, నాతో ఏదో అవసరం వచ్చిందని మాత్రం గ్రహించాను. లేకపోతే అనంతమ్మ వదిన ప్రాణం అంత తొందరగా లేచి రాదు. ఇన్నేళ్ల నుంచీ అనంతమ్మ వదిన గుణాన్ని ప్రత్యక్షంగా గ్రహించక పోయినా, దాన్ని గురించి వినటం మాత్రం చాలా విన్నాను. నే ననుమానించినంతా అయింది. జ్యేష్ఠమాసంలోగా నే నో సంబంధం చూస్తే పిల్ల పెళ్లి చేసేస్తుందిట. కట్నం అదీ బాగానే ఇస్తుందిట.

"అలాగే చూస్తాను. కాని, ఈ జ్యేష్ఠమాసం దాకా నన్నిక్కణ్ణించి ట్రాన్స్‌ఫర్ చెయ్యకుండా ఉండాలి కదా!" అన్నాను.

"ఆఁ ... దేవుళ్లా కనిపించావు. ఆ దేవుడే నిన్నిక్కడికి పంపించాడు. నువ్వు చూడాలి, తప్పదు. మా అబ్బాయిలెవ్వరూ దేశ మధ్యంలో లేరు. అందుకే పిల్లదాని పెళ్లి విషయంలో జాప్యం జరిగింది" అంది.

అనంతమ్మ ఉపయోగం ఉంటే వాడితో కబుర్లు మహా చక్కగా చెప్తుం

తుంది. కానీ, ఇంటి దగ్గిర కో పార్టీని రాత్రి ఎనిమిదింటికి రమ్మన్నాను. అందుకని తొందరగా ఇంటికి బయలు దేరాము.

"రేపు మా ఇంటికి రా" అని, గుర్తులు చెప్పి అనంతమ్మ వదిన కూడా లేచింది.

ఆ మరునాడు ఆ రాత్రి వచ్చిన వాడి కాగితాన్ని పెల్లగింఛి, శుభ్రంగా దులిపి వాగి పని చేసి పెట్టేటప్పటికి సాయంత్ర మయింది. ఆఫీసునించి వస్తూ అరండల్ పేటలో అనంతమ్మ వదిన ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాను. అనంతమ్మ వదిన నన్ను చూసి బోల్డు సంతోష పడింది.

"కాఫీ ఇవ్వనా ... ఇప్పుడు కాఫీ ఎందుకులే? ... ఇంకో గంటాగి ఇక్కడే భోజనంచేసి పోదువుగాని" అంది.

"అబ్బే. ఇప్పు డేమం పెట్టకు... మీ ఇల్లు చూసి పోదామని వచ్చాను" అన్నాను.

అనంతమ్మ వదిన గడప దగ్గిరే కూలబడింది. కాఫీ ఇచ్చే లక్షణాలేం కనిపించలేదు. "అబ్బే... ఇప్పు డేమం పెట్టకు" అని నే నన్నది భోజనంగురించి గానీ, కాఫీ గురించి కాదు. అనంతమ్మ కూర్చున్న విధానం చూసి ఈ రెండింటికీ ఆశ వదులుకున్నాను.

వాళ్ళమ్మాయి సరళను చూపించింది. సరళలో సరళత్వం అంతగా లేదు. కొంచెం భారీ మనిషి. ఏదో సతికిందని కూడా చెప్పింది. ఆ పిల్ల నే నే విషయం ఎత్తినా, "అవి మా అన్నయ్య వాళ్ళింట్లో బోల్డున్నాయి" అని గానీ మాట్లాడేది కాదు. ఆ పిల్ల మాట్లాడిందాన్ని బట్టి చూస్తే, వాళ్ళన్నయ్యా వాళ్ళింట్లో ఫాన్ దగ్గిర నించి కారు వరకూ అన్నీ ఉన్నట్టు తెలిసింది. 'మా అనంతమ్మ వదిన కొడుకు స్పెన్సర్ కంపెనీ తాలూకానా ఏం చెప్మా?' అని నా క్కనుమానం కలిగింది.

ఇంతలో మా అనంతమ్మ, "ఇప్పుడే వస్తా" నంటూ, వాకిట్లో ఉన్న చెట్టు దగ్గిరికి వెళ్ళి ఎండుటాకులు పోగుచేసి చేతిలోకి తీసుకుంది. "నీళ్ళ కాగుకింద వేసొస్తా" నంటూ దొడ్లోకి వెళ్ళింది. నాకు జ్ఞానోదయం అయింది. అనంతమ్మ వదిన కాఫీ నీళ్ళు పొయ్యదని రూఢి చేసుకుని, "వెళ్ళొస్తా" నంటూ బయలుదేరాను.

"భోజనం కూడా చెయ్య వంటుంటివి" అంటూ వీధి వాకిట్లో బోల్డు విచారపడింది అనంతమ్మ వదిన. భోజనం కాక ఇంకేం చెయ్యనన్నానో నాకు తెలియదు. ఏదన్నా చెయ్యాలని అనుకుం టే (అదయినా మనసులో) అనంతమ్మ కూతురికి సంబంధం చూసే పని మాత్రమే అయి ఉంటుంది.

"ఆఁ...ఈ ఊళ్ళో ఉండేవాళ్ళమేగా ఇంకోప్పుడు వస్తాను—నన్నీ ఊరునించి ట్రాన్స్‌ఫర్ చెయ్యకపోతే" నంటూ బయటికి నడిచాను. నా కేమిటో ఎప్పుడూ ట్రాన్సుఫరార్డరు వస్తుందనే భయం. అదీగాక ఆ క్రిందటి రోజు చెయ్యి కొంచెం బాగా తడిసింది. అలాంటప్పుడు ట్రాన్స్‌ఫ రార్డరు ఆ మరునాడే వస్తున్నంత భయం పట్టుకుంటుంది నాకు.

తరవాత కొద్ది రోజులకి ఒక సంబంధం దొరికింది. పిల్లవాడు గుంటూర్లోనే లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. పిల్లవాణ్ణి పెళ్ళి చూపులకి తీసుకు వచ్చేందుకు నేనే బ్రాడీపేట వెళ్ళాను. అత నప్పుడే కాలేజీనుంచి వచ్చినట్టున్నాడు. నన్ను చూసి "ఒక్క పది నిమిషాల టైమ్ ఇవ్వండి, మాస్టారూ! రెడీ అయిపోతాను" అని చాలా కలుపుగోరుగా తిరిగాడు. నేను మా ముగ్గు రమ్మాయిల కోసం చూసిన పిల్లవాళ్ళలో ఎవ్వరూ ఇంత మామూలుగా ప్రవర్తించలేదు. పెళ్ళికొడుకు బయలుదేరే ముందు గానీ నాకు కనిపించే వాడు కాదు.

పెళ్ళి చూపులకి వచ్చిన అతనికి ఫలహారం కూడా పెట్టలేదు అనంతమ్మ వదిన. "కతికితే అతకదు, నాయనా!" అంది పైగా.

"నే నిప్పుడే టిఫిన్ చేశానులెండి. మళ్ళా రాత్రి అన్నం తినేదాకా మంచి నీళ్ళు కూడా తాగను" అన్నా డతను.

"ఆయ నలా అంటుంటే ఇంకేం చేస్తాం?" అంటూ గడప దగ్గిర చతికిలపడింది అనంతమ్మ. కొందరు మాట్లాడుతున్నప్పుడు అంతకుముందు తాము మాట్లాడింది మరిచిపోయి మాట్లాడతారో, లేకపోతే తాము మాట్లాడింది అవతలి వాళ్ళు వినలేదన్న భరోసాతో మాట్లాడతారో నా కర్థం కాదు.

పెళ్ళిచూపు లయ్యాక, "వస్తానండి" అంటూ కుర్రాడు లేచాడు.

అనంతమ్మ వదిన మాతోబాటు వీధి వాకిలిదాకా వస్తూ, "నాయనా ... ఆ లోపలున్న రేడియో, నువ్వు వినలేదు గావల్ను. అదికూడా పిల్లదానిదే" అంది. అతను విన్నాడో లేదో గానీ, నేనుమాత్రం ఆ రేడియో వినలేదు. ఒక వేళ ఉన్నా అనంతమ్మ వదిన ఒక పట్టాన ఇస్తుం దన్న నమ్మకం మాత్రం నాకు లేదు.

"అవన్నీ మా పెద్దవాళ్ళతో చెప్పండి; నాతోగాదు" అన్నాడతను. నాకు కుర్రాణ్ణి చూస్తే ముచ్చట వేసింది. వెళ్ళేటప్పుడు రిక్షా పిలిపిస్తానంటే, "వద్దండి ... ఇక్కడే కదా ... నే నెలాగూ ఇంకాస్సేపట్లో హోటల్లో భోజనంచేసి రూముకి




# కెంప్స్ తామర మందు

* తామరను కలిగించే సూక్ష్మ క్రిములను నిర్మూలిస్తుంది త్వరితంగా.
* దురద, మంటలు మొదలగువాటిని అంత మొందిస్తుంది తక్షణమే.
* తీట, మరియు, చలి పగుళ్లకు కూడ ఉత్తమమైనది
* సత్వర రోగ నివారణ సాధ్యం చేస్తుంది.





కెంప్స్—
శతాబ్ది కాలపు
సేవాసాంప్రదాయం

కెంప్ అండ్ కో. లి., బొంబాయి-25

RANJIT-KC-2-TEL

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు.17

RATAN BATRA CW/TL/02

వెళ్ళాలి. బ్రాడీపేట సెంటరు దాకా నడిచిపోతాను'' అన్నాడు.

''అయితే, నేనూ మీతోపాటు వస్తాను'' అని బయలుదేరాను.

దారిలో అవీ ఇవీ మాట్లాడుతూ, ''మీకు జీతం ఎంతండీ?'' అన్నాను.

''ఎంతండీ ... మూడు వందలు... మాస్టర్లకి జీతా లెంతుంటాయండి?'' అన్నాడు.

''మూడు వందలంటే ... సరిగ్గా మూడు వందలా? లేకపోతే రెండు వందల పైచిలుకా?'' అన్నాను నేను. రెండు వందల పైన పైస ఎక్కువ వచ్చినా, రౌండాఫ్ చేసి మూడు వందలని చెప్పే అలవాటు చాలామంది కుంది. ఎవరో దాకా ఎందుకు; నేనా పనే చేసేవాణ్ణి. సరే, నా విషయం వేరనుకోండి. నా రాబడి ఎన్ని వందలనయినా చెప్పుకోవచ్చు! 'ఇతను కూడా ఇల్లాగే చెబుతున్నాడా' అని అనుమానం వచ్చి అడిగాను. ఎంతయినా అనంతమ్మ వదినకి మగదిక్కుని, పైగా పెళ్ళి పెద్దను కూడాను.

అతను నవ్వుతూ, ''రెండు వందల పైచిలుకు కాదండి. మూడు వందల పైచిలుకే! మూడు వందల అరవై'' అన్నాడు.

'అయితే ఇంకేం?! భేషుగ్గా నాలుగు వందలని చెప్పుకోక' అందామనుకుని ఎందుకో మానేశాను.

''ఇంకా పైనేమన్నా ముడులుందా? ... అంటే పై సంపాదన'' అన్నాను. నా వెధవ బుద్ధి పోనివ్వకున్నాను కాదు. రెండు వందల జీతం వచ్చే నాకే ఇంత పై సంపాదన ఉంటే నాలుగు వందలు వచ్చేవాడికి ఇంకా ఎక్కువ ఉంటుందని నా అంచనా. కానీ, అలాగా ద... లేదన్నాడు. తనకి వెనకాల ఆస్తి కూడా లేదన్నాడు.

''ఆఁ ఉండకపోతుందా? మీరు లేదంటే ఎంతో కొంత ఉండి ఉం... తుంది లెండి ... మీ జీతం నాలు... వంద లయితే మూడు వందలని చెప్తా... మీరు. మీ మాటలు నమ్మకూడదు'' అన్నాను నవ్వులో వనువు ధ్వనింపజేస్తూ.

''లేదండి... బాబూ'' అన్నా డత...

అతగాడు తనకి ఆస్తి లేదంటే అతనంటే నాకు గౌరవం ...ంది. మా పెద్దమ్మాయిని పదెకరా లిస్తా... కిచ్చాను. అతగాడికి ఈ లెక్చరర్ కంటే ఎక్కువ ఆదాయం రాదు. అయి... భూ వసతి అనేదుంది చూడండి. ''... ని అతన్ని వదిలేసి నా దారిన నేనింటికి పోయాను.

కానీ, మా అనంతమ్మ వదిన ... సంబంధం కుదర్చమని చెప్పింది. ...

నా కెందుకు? విషయాలన్నీ మాట్లాడుకున్నారు. అన్ని కండిషన్సు సెటిల్ చేసుకున్నారు. ఇరు పక్షాల వాళ్ళు ఇచ్చుకోవలసినవీ, పుచ్చుకోవలసినవీ నిర్ణయించుకున్నారు. చివరికి తాంబూలాలు పుచ్చుకునే టప్పుడు అలనివైపు వాళ్ళు, "మనం అనుకున్నవి మళ్ళీ ఒకసారి ఈ పెద్దల ముందు అనుకుందాం" అన్నారు. మా అనంతమ్మ వదిన ప్రతిభ కర్ణాకర్ణికగా తెలిసి ఇట్లా అన్నా రనుకున్నారు. వాళ్ళ అనుమానమే నిజమయింది. అంతకుముందు ఒప్పుకున్నది ఒకటి—అను ఒప్పుకోలేదంది అనంతమ్మ. వాళ్ళు తెల్లబోయారు. ఇంకొకళ్ళయితే వెళ్ళబోయే వాళ్ళు, కానీ, వీళ్ళ మర్యాదస్తులు గనక అట్లాగే కూర్చున్నారు.

నేను లేచి అనంతమ్మ వదిన్ని లోపలికి తీసుకువెళ్ళి, "ఇదేం పని? ! మొన్న ఒప్పుకున్నావు గదా దానికి" అన్నాను.

"నువ్వూరుకో, సుబ్బులూ! ... వీళ్ళు కొంచెం మర్యాదస్తుల్లా ఉన్నారు. పది మందిలో గట్టిగా మాట్లాడలేరు. ఇంతవరకూ వచ్చింది మానుకుని పోరు. ఇప్పుడే మనం గట్టిగా ఉంటే ఒకటి తప్పినా తప్పుతుంది" అంది.

ముక్కుమీద వేలు వేసుకున్నాను నేను. మధ్యలో నేను మధ్యవర్తిత్వం ఎందుకు నిర్వహించానా అని అనుకున్నాను. అన్న మాట ఎంత తేలిగ్గా లేదంది? ఈ పిల్ల పెళ్ళి చేసిన తరవాత కాశీకో, రామేశ్వరానికో వెళ్ళమని సలహా ఇద్దామనుకున్నాను. కానీ అనంతమ్మ వదిన రాజకీయాల్లో ఉండతగ్గది.

"సరే. వాళ్ళు మర్యాదస్థులే... మరి మన మర్యాదో?!" అన్నాను నేను.

అనంతమ్మ వదిన ఏం మాట్లాడలేదు. నవ్వింది. 'ఔరా?' అని మళ్ళీ ముక్కుమీద వేలు వేసుకున్నాను నేను. అనంతమ్మ వదిన ప్లాను నెరవేరింది.

"మీ రిదివరకు ఒప్పుకున్నా ఇప్పుడు ఒప్పుకోవటం లేదు కాబట్టి ఇక ఆ విషయం మరిచిపోదాం... ముహూర్తం ఎప్పుడు పెట్టుకుందాం?" అన్నారు వాళ్ళు.

"మీ రెప్పుడంటే అప్పుడే ... మీ ఇష్టప్రకారమే కానివ్వండి. మీ మాట ఎప్పుడు కాదంటాం గనక" అంది అనంతమ్మ చతికిలపడుతూ.

'చాలా గడుసు మనిషి' అనుకున్నాను.

వాళ్ళు వెడుతూంటే వీథిలో దాకా వెళ్ళి "అయ్యో! నన్ను క్షమించాలి మీరు. తప్పదు. ఇవి చేతులు కావు" అన్నాను చేతులు పట్టుకుంటూ. నా కిలాంటి వేషాలు వెయ్యటం అలవాటే. డబ్బు తిన్న తరవాత కాగితం కదల్చటానికి ఒక నిమిషం ఆలస్యమయితే నిలువెత్తున లేచే వాడు డబ్బిచ్చిన వాడు.

'అయ్యా, క్షమించండి' అని ఎన్నో తడవ లన్నాను అలాంటప్పుడు. డబ్బివ్వక ముందు సంవత్సరాలకి సంవత్సరాలు కాగితాన్ని తొక్కిపట్టినా కిక్కురు మనరు. కానీ డబ్బిచ్చాక ఒక నిమిషం ఆలస్యం చేసినా ఎగిరి పడతారు! ఏమిటో ఈ మనుష్యులు!

ఆయన నవ్వి, "మీరేం చేస్తారు లెండి ... అయినా, ఇవి ముఖ్యం కాదుగా" అన్నాడు.

"ఇంటి వెనకాల అల్లుణ్ణి ఉంచుకుని ఇంతకాలం వెతికావు, వదినా!" అన్నాను లోపలికి వెడుతూ.

'అవును. ఇప్పటికయినా నీవల్ల సానుకూలపడింది' అంటుం దనుకున్నాను. కానీ అనంతమ్మ వదిన అట్లా అనలేదు.

"దేనికయినా ఘడియ రావాలి" అంది.

నేను బయటకు నడిచాను.

* * *

ముహూర్తాలు పెట్టుకున్న పది రోజుల తరవాత ఒక సాయంత్రం అనంతమ్మ వదిన ఇంటికి వెళ్ళాను. అనంతమ్మ, ఇంకో మగమనిషి ఏదో ఘర్షణ పడుతున్నారు. అతను అనంతమ్మ కొడుకుట. దేశాల వెంట ఉన్న వాడు దేశం మధ్యకి వచ్చాట్ట రాత్రి. ఇంటి మధ్యలో కూర్చుని ఇద్దరూ పోట్లాడుకుంటున్నారు. సారాంశ మేమిటంటే, ఈ కొడుక్కి అనంతమ్మ డబ్బంతా కూతుళ్ళకి పోస్తోందని అనుమానం. అతగాడు అనంతమ్మని పూర్తిగా అర్థం చేసుకోలేదు. అనంతమ్మ డబ్బు పొయ్యటం తన స్వంత విషయంలోనే చేసుకోదు. ఈ పెళ్ళి విషయం తెలిసి ఎంత ఖర్చు చెయ్యబోతూందో తెలుసుకుందామని, ఓ వెయ్యి పుచ్చుకు పోదామని వచ్చాట్ట. వెయ్యి ఇవ్వకపోతే పెళ్ళికి రానన్నాట్ట. దేశాల వెంట కానిదేశంలో ఉన్నాడు, పాపం, డబ్బు అవసరం ఉండవచ్చు.

"పోనీ, ఇవ్వరాదూ? లేకపోతే పెళ్ళికి రాడేమో?" అన్నాను నేను అనంతమ్మను చాటుగా పిలిచి.

"రాకపోతే పోనీ" అంది అనంతమ్మ.

అనంతమ్మ చాలా డబ్బు పోగుచేసింది. పరమ పీనాసి మనిషి. అనంతమ్మ వదిన్ని చూస్తూంటే నాకు చప్పున గడ్డివాము దగ్గిర కుక్క గుర్తు వస్తుంది. తను తినదు, తింటానికి ఇతర్లని రానివ్వదు.

మరెట్లా తీసుకున్నాడో గానీ ఆ వెయ్యి రాబట్టుకుని అతగాడా మరునాడు బయలుదేరాడు. పెళ్ళికి తప్పకుండా వస్తా నన్నాడు. అతగాడు వెళ్ళబోతూండగా మద్రాసులో ఉన్న అనంతమ్మ కూతురు దగ్గిరనుంచి ఉత్తరం వచ్చింది. దానికి సుస్తీ చేసిందిట. పథ్యానికి కొంచెం పాత చింతకాయ పచ్చడి పంపమని రాసింది.

"పచ్చడీ లేదు, ఏం లేదు" అన్నాడతను. అప్పుడే ఉత్తరం రాసి పారేశాడు. ఇంగ్లీషు మందులకి పథ్యం అక్కర్లేదన్న విషయాన్ని తన విజ్ఞానం ద్వారా విశదీకరించాడు.

'నాయనా! ఈ విషయంలో అనంతమ్మ కొడుకువే నువ్వు' అనుకున్నాను.

పెళ్ళిరోజు వచ్చింది. అవతల విడిదిలో పెళ్ళివారు స్నాతకం ముగించుకుని కూర్చున్నారు. పెళ్ళికొడుకు కాశీయాత్రకు సిద్ధంగా ఉన్నాడు. పెళ్ళికూతురు అన్నగారు వెళ్ళి, కాళ్ళు కడిగి తీసుకురావాలి. అనంతమ్మ కొడుకులు 'ఇద్దరిలోను ఎవ్వరూ బయలుదేరటం లేదు. విడిదినించి రెండు మూడు కబుర్లు వచ్చాయి. పెళ్ళికొడుకు నిజంగానే కాశీకి కాకపోయినా, విడిదినించి వెళ్ళిపోతాడేమోనని నాకు భయం వేసింది.

నేను అనంతమ్మ దగ్గిరికి వెళ్ళి, "మీ అబ్బాయి డబ్బిస్తేగానీ, వెళ్ళి కాళ్ళు కడగడేమో! ... ఓ వెయ్యి పారెయ్యి... ఇలాంటప్పుడు డబ్బుకోసం చూసుకోగూడదు" అన్నాను.

"ఆఁ ... కాళ్ళు కడిగించుకునేవాడికీ డబ్బు, కడిగే వాడికి డబ్బు! ... ఎక్కణ్ణుంచి తేను?" అని రుసరుసలాడుతూ లోపలికి వెళ్ళింది. కాస్సేపటికి అనంతమ్మ కొడుకు విడిదికి బయలుదేరాడు. అప్పుడు పాపం, మా అనంతమ్మని చూస్తే జాలి వేసింది. 'పాపం! ఆ మగాయన లేకపోయినందువల్ల గదా ఇదంతా' అనుకున్నాను. నా కా పెళ్ళిలో పెళ్ళివా రెవరా అని అనుమానం వేసింది. అనంతమ్మ కొడుకులికి పెళ్ళివారికన్నా ఎక్కువ సౌకర్యాలేర్పరచవలసి వచ్చింది.

పెళ్ళి అంతా పేరంటం మాదిరి బాగానే జరిగింది. పెళ్ళికూతురి కిచ్చే చోట పెళ్ళికొడుకు పదహారు రూపాయలే ఇచ్చాట్ట. మాటవరహాల్నేమో చూడండని ఎవరో ఎకసెక్కాలాడారుట! పెళ్ళిళ్ళలో ఇలాంటి వెధవాయిలు చాలా మంది ఉంటారు.

"చూశావా! ... పీనాసితనం! ... పదహారు రూపాయలు చదివించారు" అని గునిసింది అనంతమ్మ నా దగ్గిర.

అనంతమ్మ ఇంకోళ్ళని, అందులో ఈ పెళ్ళి వారిని పీనాసివాళ్ళనడం నా కాశ్చర్యాన్ని కలిగించింది.

"అబ్బే ... కొందరికి ఈ చదివించటాలు నచ్చవు ... అంతే అయ్యుంటుంది" అన్నాను.

నేను చెప్పింది అనంతమ్మకి అర్థం కాలేదు. ఏ సందర్భంలో నన్నా చదివింపులప్పుడు రెండు రూపాయలు చదివించినా, లేచి నిలబడి పేరు చెప్పించుకుని మరీ చదివించుకునే స్వభావం అనంతమ్మది. ఆ తరవాత వాళ్ళ కో పైస కూడా ఇవ్వదు. ఎకసెక్కాలాడిన వెధవలుకూడా అట్లాంటివాళ్ళే అయి ఉంటారు. అందుకే నే చెప్పింది అనంతమ్మకి అర్థం కాలేదు.

తరవాత పది రోజులలో అనంతమ్మ అల్లుడు పిల్లదానితో కలిసి హనీమూన్‌కి మద్రాసు, ఇంకా ఆ పైకి బయలుదేరి వెళ్ళాడు. ఆ పది రోజులూ అతగాడు చేసిన ఖర్చును గురించి వింటే, ఇతగాడికి పై సంపాదన ఉండే ఉండాలి అని నేను ధ్రువపరుచుకున్నాను.

ఒకనాడు అనంతమ్మతో అన్నాను: "ఏదో తక్కువ చదివించాడని గునిశావు. ఇప్పు డితను ఖర్చు చేసినదాంట్లో ఓ పదోవంతు అప్పు డివ్వదలుచుకుంటే ఇవ్వలేడా? కొందరికీ పబ్లిసిటీ నచ్చదు, అంతే" అన్నాను.

అనంతమ్మ నే నడిగిన దానికి సమాధానం చెప్పకుండా, "ఆఁ ... ఇట్లా అయితే ఏం బాగుపడతారు?" అంది.

అనంతమ్మ ఉద్దేశ్యంలో డబ్బు అలమరలో పెట్టి దాచుకునేందుకేగాని, ఖర్చు పెట్టేందుకు కాదు. ఆ మనిషి అంతకంటె ఎక్కువ ఆలోచించలేదు. ఆ మని షంతే!

* * *

నాకు గుడివాడ ట్రాన్స్‌ఫ రయింది. ఆ తరవాత అనంతమ్మ వదిన విషయాలు నాకేం తెలియలేదు. అనంతమ్మకి నేను కుదిర్చిన సంబంధంవాళ్ళకి భూపసతి లేదన్న సంగతి నాకింకా పీకుతూనే ఉంది. ఎందుకో అతనంటే నాకు ఎక్కువ భావం కలగలేదు. అనంతమ్మని చూస్తూ, అతన్ని గురించి ఆలోచిస్తూ గుంటూర్లో ఉన్నప్పుడు నా కీ భావన కలుగలేదు కానీ, ఈ గుడివాడ వచ్చాక అలాంటి భావం వస్తూంది నాకు.

నాకూ, మాఅనంతమ్మ వదినకీ ఒకవిషయంలో మాత్రం ఏకీభావం ఉంది. మా ఇద్దరికీ భూపసతి అంటే ఎక్కళ్ళేని గౌరవం. కారులో దర్జాగా తిరుగుతున్న పెద్దమనిషయినా భూపసతి లేకపోతే నా కతనంటే గౌరవభావం వచ్చినా

కలగదు. ఈ విషయంలో అనంతమ్మ వదిన నా కంటె నాలు గాకులు ఎక్కువే చదివింది. రెండు కార్లున్న ఒక ప్రొఫెసర్‌గారికి భూవసతి లేదని ఆయన పెళ్లాం ముందే బోల్డు సానుభూతి చూపించి, తనకి నాలుగున్నర ఎకరాల భూమి ఉందని ఘనంగా చెప్పుకుంది అనంతమ్మ ఒకసారి.

మా రెండో అమ్మాయి అనంతమ్మ అల్లుడి పట్ల నాకున్న భావాలన్ని మార్చి వేసింది. మా రెండో అల్లుడు విశాఖ పట్నంలో ఉంటున్నాడు. అనంతమ్మ అల్లుడు గుంటూర్లో మానేసి ఇప్పుడు విశాఖపట్నంలో యూనివర్సిటీలో పని చేస్తున్నాట్ట. వాళ్లు కూడా మా రెండో అమ్మాయి వాళ్లు ఉండే బజార్లోనే ఉంటున్నారుట! ఆ మధ్య ఎవరో ఒక త్యాగ్రష్టుడు అనంతమ్మ వదిన దగ్గిరికి వెళ్లి ''అయ్యో! మీ అల్లుడికి సొంత కొంప కూడా లే'' దని ఏడ్చాట్ట! ఈ త్యాగ్రష్టుడికి కూడా నా మాదిరే భూవసతి అంటే ఆపేక్ష అనుకుంటాను. వీడు త్యాగ్రష్టుడని ఎందుకన్నా నంటే— వీడికి భూవసతి అంటే ఆపేక్ష ఉందని కాదు. అనంతమ్మనించి ఏదో ఆశించే వా డా ఏడుపు ఏడిచి ఉంటాడు. అనంతమ్మ దగ్గిరనించి ఏదో ఆశించిన వాడు త్యాగ్రష్టుడే మరి! అదీగాక మా రెండో అమ్మాయి చెప్పినదాన్ని బట్టి అనంతమ్మ అల్లుడంటే నాకు గౌరవం ఏర్పడింది. ఇలా ఒక త్యాగ్రష్టుడు అనంతమ్మ దగ్గిర ఏడ్చాట్ట అని నేను మా అమ్మాయితో అంటే దానికి కోపం వచ్చింది.

''మీ అనంతమ్మ లాగా బ్రతికితే అతగా డీ పాటికి చాలా ఇళ్లు కట్టించే వాడు. కానీ అట్లా బ్రతకటం వాళ్ల రక్తంలోనే లేదు. మీ అనంతమ్మ ఆయన మాదిరి వెయ్యి జన్మ లెత్తినా బ్రతకలేదు. ఈ జన్మలో అట్లా బ్రతకటానికి ఆవిడ ఉందనుకునే ఆస్తి చాలదు'' అంది.

ఆ తరవాత కొన్నాళ్లకి పామఱ్ఱు దగ్గిర పల్లెటూళ్లో ఏవో పొలాలు కొందా మని వెళ్లాను. ఒక ఎకరమే లెండి. ఒకళ్లిద్దరు బాగా చెయ్యి తడిపారు. వాళ్లని తీసుకునే బేరానికి వెళ్లాను. ఆ ఊరికి వెడితే అనంతమ్మ చివరి కూతురి అత్తవారిని గురించి కొన్ని విషయాలు తెలిశాయి. కొన్నేళ్ల క్రితం ఆ ఊరికి వాళ్లు మకుటం లేని మహారాజులట. ఆ ఊళ్లో ఉన్న పెద్ద ఇళ్లు రెండు ఒకప్పుడు వాళ్లవేట! ఊరికి రెండు వైపుల ఉన్న పొలాలన్నీ వాళ్లవేట. ఆ ఊళ్లో ఉన్న గుడి వాళ్లు కట్టించిందట. చేతికి ఎముక లేదన్నట్టుగా వాళ్లు పుణ్యకార్యాలు చేయించే వాళ్లట. వాళ్లింట్లో ఏదన్నా శుభకార్యం జరిగితే ఊరు ఊరంతా కొన్నిరోజుల పాటు వాళ్లింట్లోనే భోజనంచేసే వారుట! వాళ్లిల్లు ఎప్పుడూ పెళ్లివారిల్లు మాదిరిగా ఉండేదిట! అనంతమ్మ చివరి కూతురు పెళ్లి చేసినప్పుడూ చూశాను. అదీ పెళ్లివా రిల్లేనా! ప్రభుత్వం ఆ ఊళ్లో బడి పెట్టించక పూర్వం ఆ ఊళ్లో బడి పెట్టించి దాన్ని నడిపించారుట! కానీ ఇప్పటి పరిస్థితి ఏమిటంటే వాళ్లు కట్టించిన గుడిలో ఉండే అర్చకుడు వాళ్లు రాసి ఇచ్చిన అయిదెకరాలనీ పదెకరాలు చేసుకున్నాడు. వాళ్లకి మాత్రం ఇపుడో అయిదెకరాలు



ముదిమి ఫోటో— పి ఎమ్. వరప్రసాదరావు

మాత్రం ఉన్నాయి. కానీ ఆ హుందా మాత్రం తగ్గలేదు.

అయినా అయిదారెకరాలు ఉంచుకుని నే వడిగినప్పుడు 'ఆస్తేం లేదండి బాబూ!' అని ఎందుకన్నాడో నా కర్థం కాలేదు. భూవసతి అంటే పడిచచ్చే నాకూ, అనంతమ్మకీ ఇప్పుడు వాళ్లకున్న దానికంటే ఏమీ ఎక్కువ లేదు. అదయినా గడ్డితిని సంపాదించింది. నా విషయంలో 'గడ్డితిని సంపాదించటం' అనేది అలంకార ప్రాయంగానే ఉపయోగించచ్చు. మా అనంతమ్మ విషయంలో అది అక్షరాలా నిజం. ఎంతో తెలిసినవాడు మాత్రమే తనకేం తెలియదని చెప్పుకో గలిగినట్టు, ఎంతో ఉన్నవాడు మాత్రమే తనకేం లేదని చెప్పుకో గలుగుతాడేమో ననిపించింది నాకు! అవును మరి! అన్ని విషయాల్లోనూ ఇంతవరకూ, ఇప్పుడు కూడా అతగాడు నా కంటే మా అనంతమ్మ కంటె బాగా ఉన్నవాడే మరి!

ఆ ఊళ్లో గుడిలో ప్ర పం పెట్టు కుంటూ ఒకప్పుడు అతనంటే కలిగిన తక్కువ భావానికి లెంపలు వేసుకున్నాను. గుళ్లోకి వెళ్లి ఒక దండం బెట్టి లెంపలు వేసుకుంటే పాపం పోతుందన్న ధీమా నాలో గట్టిగా ఉండేది. అనివార్య పరిస్థితుల్లో పాపం చేసి పశ్చాత్తాపంతో ప్రార్థిస్తే దేవుడు క్షమిస్తాడేమోగాని, అలవాటుగా చేసే పాపాలకి పరిహారం ఉంటుందా అన్న అనుమానం నా కీ మధ్యే కలుగుతూంది. ఆ గుళ్లోనే అనంతమ్మ జీవితం గురించి మొదటి సారిగా జాలి పడ్డాను.

'అనంతమ్మ వదినా! మా అమ్మాయి చెప్పిందే కరెక్టు. వెయ్యి జన్మ లెత్తినా వాళ్లు ఒక రోజు బ్రతికినట్టు నువ్వు బ్రతకలేవు. ఇది నిజం! నువ్వు గడ్డివామి దగ్గిర కుక్కలాంటి దానివి' అని అనుకున్నాను.

ఈ మధ్య కొన్నాళ్లుగా మా రెండో అమ్మాయి చెప్పేదాంట్లో నిజం నాకు కనిపిస్తూంది. జీవితం అంటే అర్థం దానికి తెలిసినట్టు నా కిన్నేళ్లు వచ్చినా సరిగా తెలియదేమో అనిపిస్తూంది. డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టటమే గొప్పదనం కాదు. ఇది నేను ఒప్పుకుంటాను. డబ్బు న్యాయంగా సంపాదిస్తూ, తగినట్టు ఖర్చు పెట్టాలి. ఇదీ ఒప్పుకుంటాను. కానీ, మా అమ్మాయి 'న్యాయంగా సంపాదించటం', 'అన్యాయంగా సంపాదించటం' అంటుంది. ఇదేమిటో నా కింకా బోధపడటం లేదు. దానికి చిన్నతనం లెండి. చెప్పటం సరిగా చేతకాలేదు. మనిషి పిసినిగొట్టుగా బ్రతకటం వల్ల ఇతరులకేం హాని లేదు. అందుకని అలాంటి వాళ్లని విమర్శించవలసిన అవసరం లేదు. కానీ, పిసినిగొట్టుగా బ్రతుకుతూ, తను జీవచ్ఛవం మాదిరిగా మారి, కూడబెట్టిన డబ్బును గురించి గొప్పలు చెప్పుకుంటూ, డబ్బు ఖర్చుచేసేవాళ్ల దగ్గిర లేని డబ్బుని గురించి వెలితిగా మాట్లాడే వాళ్లని గురించి విమర్శించటం తప్పేం కాదు. అలాంటి వాళ్లను గురించి జాలి పడటం కూడా శుద్ధ పొరపాటంటుంది మా అమ్మాయి. పైగా డబ్బు కూడబెట్టటం కోసమే బ్రతుకుతూ, పైసా ఖర్చు చెయ్యడానికి మాట నిలబెట్టుకోవటం అంటే ఏమిటో తెలియని వాళ్ల జీవితాలు చాలా హేయమైనవి. మా అనంతమ్మ ఈ కోవకే చెందుతుంది.

ఆ తరవాత ఎప్పుడో గుంటూరు వెళ్లినప్పుడు అనంతమ్మ వదిన ఇంటికి వెళ్లాను. గుంటూరుకు ట్రాన్స్‌ఫరయి కాదులెండి. కొన్నాళ్లు పనిచేసిన ఊరికి నన్ను మళ్లీ ట్రాన్స్‌ఫర్ చేస్తే లేం దేముందీ? వాళ్ల అల్లుడు తాలూకువాళ్లు కట్టించిన గుడిని గురించి, బడిని గురించి చెప్పి, ''ఎందుకు వచ్చిన బతుకులు మనవి? అర్థంలేని బ్రతుకులు!'' అన్నాను.

''అవును! అర్థంలేని జీవితాలు... డబ్బు లేని జీవితాలు... భూవసతి కూడా లేదు'' అంది అనంతమ్మ, మహారాజ సింహాసనానికి ఆనుకున్నట్టు గోడకి చేరగిలబడుతూ. తన ఇల్లొక దేవేంద్ర భవనం అని, త నొక మహారాజని ఆవి అనుకుంటుంది అనంతమ్మ.

'అది కాదు, అనంతమ్మ వదినా! నువ్వొకళ్లని గురించి జాలిపడ నక్కర్లేదు. అలాంటి దురదృష్టవంతు లీ ప్రపంచంలో ఉండరు. నీ గురించి నువ్వాలోచించుకో' అని విడమరిచి, మా రెండో అమ్మాయి నాకు చెప్పినట్టు చెబుదా మనుకున్నాను. అయినా, మా రెండో అమ్మాయి చెప్పినట్టు అనంతమ్మ ఎన్ని జన్మ లెత్తినా ఇంతే కాబోలు! మధ్యలో నా బుర్ర బద్దలు కొట్టుకోవటం దేనికి?

అందుకనే, ''మరే'' అంటూ బయటికి నడిచాను. ★